వాసవి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-11-2025,శుక్రవారం

## హోరా హోరు పోరులో కాంగ్రెస్ దే ఘన విజయం



.24,729 ఓట్ల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయాన్ని సాధించారు.

. నవీన్ యాదవ్ గెలుపును అధికారికంగా ప్రకటించిన ఈసీ

.నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు వచ్చాయి.

.జూబ్లీహిల్స్ వంటి ప్రతిష్ఠాత్మక నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది.

**హైదరాబాద్, నవంబర్14:**జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయాన్ని నమోదు చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో ఓడించారు. ప్రారంభ రౌండ్ నుంచే ముందంజలో కొనసాగిన నవీన్ యాదవ్ చివరి వరకు ఆధిక్యాన్ని నిలబెట్టుకుని స్పష్టమైన గెలుపును సాధించారు. అధికార ఎలెక్షన్ కమిషన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, మాగంటి సునీతకు 74,259 ఓట్లు లభించాయి. ఈ సంఖ్యలతో నవీన్ యాదవ్ సుమారు 24,729 ఓట్ల భారీ మెజార్టీతో విజేతగా నిలిచారు. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి 17,061 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యా గెలుపు శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్ ఎటువంటి దశలోనూ కాంగ్రెస్‌ను ఛాలెంజ్ చేయలేకపోయింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ఈకీలక ఉపఎన్నికలో గెలుపు శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. ఈ ఎన్నికలో మొత్తం 924 మంది నోటాకు ఓటు వేశారు. ఈ విజయం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయంగా మరింత బలం చేకూర్చినట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. ఫలితాలు ప్రకటించిన వెంటనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. కాంగ్రెస్ విజయం సాధించడం జూబ్లీహిల్స్ వంటి ప్రతిష్ఠాత్మక నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయం సాధించడం పార్టీ శ్రేణుల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. స్వతంత్ర అభ్యర్థులలో బేర బాలకిషన్ అత్యధికంగా 175 ఓట్లు పొందడం గమనార్హం. ప్రభుత్వం ఏర్పడినతర్వాత జరిగిన ఈ ఉపఎన్నిక ఫలితాలు రేవంత్‌రెడ్డి నాయకత్వానికి బలం చేకూర్చినట్లు రాజకీయవర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## నిజమోతున్న ఎగ్జిట్ పోల్స్ ..ఎన్డీఏ విజయం



**బీహార్, నవంబర్ 14:** బీహార్ ఎన్నికలు చాలా ఆసక్తిగా జరిగాయి. చివరి వరకూ ఫలితాలపై తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. అయితే ఎట్టకేలకు బీహార్ లోఎన్డీయే కూటమి తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంది. ఈ ఎన్నికల్లో బీహార్ మహిళలు ఫలితాలను డిసైడ్ చేశారు. మహిళలు ఎన్డీయే వెనుక నిలబడటానికి ఒక ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి మహిళారోజ్ గార్‌యోజన్ బీహార్‌లో ఇప్పటివరకూ జరిగినఎన్నికలన్నింటిలో 2025ఎన్నికలు చాలా ప్రత్యేకం. ఈసారి అత్యంత భారీ సంఖ్యలో ఓటర్లు ఎన్నికల్లో పాల్గొన్నారు. బీహార్‌లో ఈఏడాది రికార్డుస్థాయిలో67.13శాతం పోలింగ్ నమోదైంది. ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తునతరలి వచ్చి ఓటేశారు. ఏకంగా 71.78శాతం మంది మహిళలు ఈఎన్నికల్లోఓటేశారు. మహిళల్ని అమితంగా ఆకట్టుకున్న పథకం ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజన్గ అనే చెప్పాలి. ఈ పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలకు ఏటా రూ.10వేలు అందుతాయి. సుమారు 1.3కోట్ల మంది మహిళలు ఉన్నఆరాష్ట్రంలో ఈ పథకంబా గా ఆకట్టుకుంది. ఇది ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడానికి తోడ్పడింది. ఒకేసారి పదివేల ఆదాయంతో ఫిదాఎన్డీయే కూటమి అమలు చేసిన ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజన స్కీమ్ ద్వారా ఆ రాష్ట్రంలోని మహిళలకు బలమైన ఆర్థిక సాయం అందినట్లయింది. 2022 సర్వే ప్రకారం బీహార్‌లోని 34శాతం కంటే ఎక్కువ కుటుంబాలు నెలకురూ.6,000 లేదా అంతకంటే తక్కువఆదాయంతో జీవిస్తున్నారని తేలింది. ఇలాంటి కుటుంబాలకు ఒకేసారి రూ.10వేలు అందడం అనేది చాలా పెద్దవిషయం. దాంతో పథకం ఆగిపోతుందేమో అన్న భయంతో మరొకసారి బీహార్ ప్రజలు నితీష్ కుమారికి ఓటేసి గెలిపించారని నిపుణులు అభిప్రాయం. అంతేకాక 125 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం, వృద్ధాప్య పెన్షన్ రూ.1100 పెంచే హామీ వంటి ఆకట్టుకునే పథకాలు కూడా ఎన్డీయే గెలుపుకు కారణం అయ్యింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా ప్రకటించలేదు. మెజార్టీ సీట్లు వచ్చిన తర్వాత, శివసేన భాగస్వామి ఏక్‌నాథ్ షిండేకు కాకుండా, బీజేపీ అభ్యర్థి దేవేంద్ర ఫడ్నవీస్‌కు ముఖ్యమంత్రి పదవిని అప్పగించారు. బీహార్‌లో కూడా అదే దృశ్యం పునరావృతం అయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి. బీజేపీ నుంచి శక్తిమంతమైన నాయకులైన సామ్రాట్ చౌదరి లేదా విజయ్ కుమార్ సిన్హా ఇద్దరిలో ఒకరికి ముఖ్యమంత్రి అవకాశం దక్కవచ్చని అంచనా.

## టీచర్లందరికీ టెట్ కంపల్సరీ తెలంగాణ విద్యాశాఖ ఉత్తర్వులు



**హైదరాబాద్, నవంబర్14:**తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ రాష్ట్రంలోని ఇన్‌సర్వీస్ టీచర్లకు టెట్ అర్హతను తప్పనిసరి చేస్తూ ఈరోజు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకుటెట్ పరీక్షప్రధానంగా కొత్త నియామకాలకు మాత్రమే అవసరమైన అర్హతగా ఉండేది. అయితే సుప్రీంకోర్టు తాజా మార్గదర్శకాల ప్రకారం, ఇప్పటికే ఉద్యోగంలో ఉన్న టీచర్లు సర్వీసులో కొనసాగాలన్నా, భవిష్యత్‌లో ప్రమోషన్లు పొందాలన్నా టెట్‌క్వాలిఫికేషన్ తప్పనిసరి అయ్యింది. ఈ మార్పులతో రాష్ట్ర విద్యారంగంలో పెద్దపరిణామం చోటుచేసుకున్నట్లైంది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, 2009 తర్వాత నియమితులైన సుమారు 30వేల మంది టీచర్లకు ఈ నిబంధన ప్రత్యక్షంగా వర్తించనుంది. వీరిలో చాలా మంది ఇప్పటివరకు టెట్ పరీక్ష రాయకపోవడం, లేదా ఉత్తీర్ణత సాధించకపోవడం వల్ల ఈ నిర్ణయం వారిపై తక్షణ ప్రభావం చూపనుంది. టెట్‌ను తప్పనిసరి చేయడం వల్ల పాఠశాలల విద్యా నాణ్యత, బోధన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. సుప్రీంకోర్టు విద్యార్హతల అమలులో సమానత, ప్రొఫెషనల్ సామర్థ్యాల పెంపు కోసం తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్రం అమల్లోకి తెచ్చింది. రానున్న రెండు సంవత్సరాల్లో ఇన్‌సర్వీస్ టీచర్లు అందరూ టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సిందిగా విద్యాశాఖ స్పష్టంచేసింది. ఈ క్రమంలో టీచర్లకు శిక్షణాకార్యక్రమాలు, మాక్ టెస్ట్‌లు, సన్నాహక తరగతులు నిర్వహించే అవకాశమున్నట్లు అధికారులు సూచించారు. టెట్ పాస్ కాని వారి ప్రమోషన్లు నిలిచిపోతాయని స్పష్టత రావడంతో ఉపాధ్యాయ వర్గాల్లోఆందోళన, చర్చలు మొదలయ్యాయి. అయితే విద్యాశాఖ మాత్రం ఈ నిర్ణయం విద్యార్థుల నేర్పునాణ్యత పెంపు, పాఠశాలల అభివృద్ధి, కొత్త విద్యా విధానాల అమలులో కీలకమని స్పష్టం చేస్తోంది.

## ఈ ఉప ఎన్నికలు మాకు కొత్త ఉత్సాహం ఇచ్చాయి: కే.టీ.ఆర్



**హైదరాబాద్, నవంబర్14:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రాభవం స్పష్టమైంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25 వేల ఓట్ల ఆధిక్యంతో నవీన్ యాదవ్ గెలుపొందడం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. బీఆర్ఎస్ వ్యూహం కొనసాగింపు కేటీఆర్ కీలక వ్యాఖ్యలుబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఫలితాలపై స్పందిస్తూ రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని తమ పార్టీ కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడటానికి నిరంతరం పోరాడుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఓటమి వచ్చినప్పటికీ, ఈ ఎన్నిక ప్రచారం తమ పార్టీకి కొత్త ఉత్సాహం ఇచ్చిందని ఆయన అన్నారు. ఇక పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు రాజకీయ అనుభవం తక్కువగా ఉన్నప్పటికీ, ఆమె ఎంతో శ్రమించి పోటీ చేశారని కేటీఆర్ అభినందించారు. కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో బలమైన విపక్ష పాత్రను పోషించిందని, కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల అసలైన పరిస్థితిని ప్రజలకు వివరించామని, జూబ్లీహిల్స్ ప్రాంతానికి తాము అధికారంలో ఉన్నప్పుడు 5,000 కోట్ల అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. అలాగే పోలింగ్ రోజున జరిగినట్లు యాదృచ్ఛిక దొంగఓట్ల ప్రయత్నాల ఆధారాలు ఉన్నాయని, వాటిపై చర్చ జరగాలని ఆయన సూచించారు. బెంగాల్ హైకోర్టు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఇచ్చిన తీర్పును ఉదహరిస్తూ ఇలాంటి పరిస్థితులు తెలంగాణలో కూడా కనీసం ఎన్నో చోట్ల ఉపఎన్నికలకు దారి తీస్తాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొత్తం మూడు రౌండ్లు కలిపి చూస్తే మూడో రౌండ్‌లో బీఆర్ఎస్‌కు 12503 ఓట్లు పోలైయ్యాయి. కాంగ్రెస్‌కు 12292 ఓట్లు వచ్చాయి. దీంతో బీఆర్ఎస్ మూడో రౌండ్‌లో 211ఓట్లు లీడ్ వచ్చింది. మూడో రౌండ్‌లో రహమత్ నగర్, వెంగళ్‌రావు నగర్ ఓట్లను లెక్కించారు. మొత్తం మూడు రౌండ్లు కలిపి చూస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ముందంజలో ఉన్నారు. యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలైంది. నాలుగో రౌండ్ కౌంటింగ్ కొనసాగుతోంది. మొదటి రౌండ్‌లో నోటాకు 99 ఓట్లు పడినట్లు తెలుస్తోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు తర్వాత నాల్గో స్థానంలో నోటా నే ఉండటం ఆశ్చర్యం. మనది వంటి పోస్టులు వ్యాప్తంగా షేర్ అవుతున్నాయి. రాజకీయ అభిమానులు ఈ పోస్టులను షేర్ చేస్తూ, పార్టీ భక్తుల మధ్య ఉత్సాహాన్ని పెంపొందిస్తున్నారు.




## త్వరలోనే ఎన్టీఆర్ బేబీ కిట్లు

**విజయవాడ, నవంబర్13:**ఏపీలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించే తల్లుల కోసం ప్రభుత్వం తీసుకువస్తున్న ఎన్టీఆర్ బేబీ కిట్ పథకం మరో కీలక దశకు చేరుకుంది. త్వరలోనే ఈకిట్లను కొత్తగా ప్రసవించినతల్లులకు అందించేందుకు ఏర్పాట్లు వేగవంతంఅవుతున్నాయి. జోన్లవారీగా వేర్వేరు సంస్థలకు సరఫరా బాధ్యతలు అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కిట్లు అందించాలనే భారీ లక్ష్యాన్ని మొత్తంగా టెండర్ ప్రక్రియలో నాలుగు సంస్థలు బిడ్లు వేయగా, అందులో మూడు సంస్థలను ఖరారు చేసినట్లు సమాచారం. పథకం అమల్లోకి వచ్చిన తర్వాత సంవత్సరానికి దాదాపు 3.50 లక్షల మంది తల్లులకు ఈ కిట్లు అందించాలనే భారీ లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకుంది. కిట్‌లో బ్యాగు, దోమతెర, ఫోల్డబుల్ బెడ్ సహా మొత్తం 13 రకాల వస్తువులు ఉండనున్నాయి.

## రాష్ట్ర ఖజానాపై ఆర్థిక ఒత్తిడి రూ.45,139 కోట్లకు చేరిన లోటు



**హైదరాబాద్, నవంబర్14:** తెలంగాణరాష్ట్ర ఖజానాపై ఆర్థిక ఒత్తిడి ఆందోళనకర స్థాయికి చేరుకుంది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలోని అర్ధకాలానికి గాను ఆర్థికలోటు భారీగా నమోదైంది. రాష్ట్రఆదాయానికి, వ్యయానికి మధ్య అంతరం క్రమేపీ పెరుగుతోంది. ఈ విధంగా సెప్టెంబర్ నాటికి ఆర్థిక లోటు రూ.45,139.12 కోట్లకు చేరుకుంది. ఈ లోటు ఇప్పటికే మొత్తం వార్షిక లక్ష్యంలో దాదాపు 83.58 శాతం రికార్డయింది. ఆర్థిక శాఖ అధికార వర్గాల వివరాల ప్రకారం, ఇదే కాలానికి రాష్ట్ర ఖజానాకు రూ.76,940 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే, ఇది వార్షిక అంచనా బడ్జెట్‌లో పేర్కొన్నదానికంటే చాలా తక్కువగా ఉంది. రెవెన్యూ లోటు, ఖర్చుల పెరుగుదలరాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, వివిధ సబ్సిడీల కోసం చేసిన ఖర్చు రూ.89,394 కోట్లకు చేరుకుంది. ఈ ఖర్చులు వేగంగా పెరుగుతూ బడ్జెట్‌లో ఎక్కువ భాగాన్ని ఆక్రమించాయి. దీంతో రాష్ట్రం రూ.12,452.89 కోట్ల రెవెన్యూ లోటులో కూరుకుపోయింది. సాధారణంగా రోజువారీ ఖర్చులను కూడా సాధారణ ఆదాయంతో తీర్చలేని పరిస్థితికి ఇది దారితీస్తోంది. కాగా, 202526 బడ్జెట్ అంచనాల్లో మాత్రం ప్రభుత్వం రూ.2,738.33 కోట్ల రెవెన్యూ మిగులును అంచనా వేసింది. రుణ సేకరణ, వినియోగం వార్షిక అంచనాప్రణాళికలో పేర్కొన్నమొత్తం 54,009.74 కోట్లరుణంలో సెప్టెంబర్ నాటికి రాష్ట్రం రూ.45,139.12 కోట్లు సేకరించింది. అయితే, ఈ విధంగా సేకరించినరుణంలో ఎక్కువభాగం కొత్తప్రాజెక్టుల కోసంకాకుండా, జీతాలు, పెన్షన్లు, వడ్డీలు వంటి సాధారణ ఖర్చులకే ఉపయోగించబడుతున్నట్లు ఆర్థిక వర్గాలు వెల్లడించాయి. దీనికి తగినట్లుగా, అభివృద్ధి కోసం ఉద్దేశించిన మూలధన వ్యయం కూడా ఆర్థిక సంవత్సరం లక్ష్యంలో 60 శాతంగా ఉంది.

## పర్యావరణ యోధురాలు తిమ్మక్క మృతి



**బెంగళూరు, నవంబర్14:**ప్రముఖ పర్యావరణవేత్త ప్రకృతికి అంకితమైన జీవితం వృక్షమాత తిమ్మక్క 114ఏళ్ల వయసులో ఇకలేరు బెంగళూరులోని ప్రైవేటు ఆసుపత్రిలోచికిత్స పొందుతూ ప్రసిద్ధ పర్యావరణవేత్త వృక్షమాత గా పిలువబడిన సాలుమరద తిమ్మక్క తుదిశ్వాస విడిచారు. అనారోగ్య సమస్యల కారణంగా జీవితం ముగిసిన ఆమె, వేలాది మొక్కలను తన పిల్లలుగా భావించి పర్యావరణానికి సేవ చేసినందుకు విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆమె మరణం పర్యావరణ ఉద్యమానికి తిరగలేని లోటు అనిపలువురు పర్యావరణ ప్రేమికులు, ప్రముఖులు వ్యక్తంచేస్తున్నారు. నిస్వార్థ సేవకు అంకితం తిమ్మక్క 1911 జూన్ 30న కర్ణాటకలోని తుమకూరు జిల్లా గుబ్బి తాలూకాలో జన్మించారు. వివాహం తరువాత సంతానం రాకపోవడం వల్ల తీవ్ర నిరాశకు గురైన ఆమె, జీవితం మొత్తం పర్యావరణ సేవలో సమర్పించుకునే నిర్ణయం తీసుకున్నారు. భర్తతో కలిసి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మొక్కలను నాటుతూ, వాటిని కాపాడుతూ వృక్షమాతగా పేరొందారు. 2019లో కేంద్ర ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి పద్మశ్రీతో సత్కరించింది. అంతర్జాతీయంగా కూడా బీబీసీ 100 అత్యంత ప్రభావశీల మహిళల జాబితాలో తిమ్మక్కను చేర్చింది. వృద్ధాప్య సమస్యల కారణంగా ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. గుండెపోటు కారణంగా యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు.

## గోడ కూలి ఇద్దరు కూలీల దుర్మరణం



**మహబూబ్‌నగర్, నవంబర్14:**మహబూబ్‌నగం జిల్లాకేంద్రంలోని పాతతోట వద్ద ప్రమాదవశాత్తు ఇద్దరు కూలీలు మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో, పాత తోట ప్రాంతంలో ఒకపురాతన భవనాన్ని తొలగించే ప్రయత్నంలో ఒక్కసారిగా భవనం నేలమట్టం అయింది. ఈ ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికులు ఇద్దరు శిథిలాల కింద చిక్కుకొని అక్కడికక్కడే మరణించారు. భవన యజమాని లక్ష్మణ్ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండానే పాత భవనాన్ని తొలగించే ప్రయత్నం చేయడం వల్లే ఈ ప్రాణనష్టం జరిగిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సహాయక చర్యలు, ప్రముఖుల పరామర్శప్రమాదం జరిగిన వెంటనే మున్సిపల్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించేందుకు ప్రయత్నాలుచేసినప్పటికీ, ఫలితం దక్కలేదు. దురదృష్టవశాత్తు ఇద్దరు భవన >>2

## జోగి రమేష్ కు 25 దాకా రిమాండ్ పొడిగింపు



**విజయవాడ, నవంబర్13:**నకిలీ మద్యం తయారీ, సరఫరా విషయంలో నమోదైన కేసులోమాజీమంత్రి జోగిరమేష్ రిమాండ్ ను ఈ నెల25 వరకూ పొడిగించారు. ఆయనతో పాటు ఈకేసులో మరో నిందితుడైనఅద్దేపల్లిజనార్ధన్ రావుకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఎక్సైజ్ కోర్టు తెలిపింది. ఈ మేరకు గురువారం వర్చువల్ గా న్యాయమూర్తి ఎదుట వీరిరువురినీ అధికారులు హాజరుపరిచారు. ఈనెల17కి వాయిదా అయితే పోలీస్‌కస్టడీ పిటిషన్లవిచారణను మాత్రం ఈనెల 17కి వాయిదా వేస్తున్నట్టు ఎక్సైజ్ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈకేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను కూడా ఈనెల20కి వాయిదా వేస్తున్నట్టుప్రకటించింది. లిక్కర్‌స్కాం లో నిందితులు చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడుల బెయిల్ పిటిషన్ మీద ఎసిబి కోర్టులో విచారణ జరిగింది. అయితే. ఈకేసుపై ఈనెల 17న మరోసారి విచారణ చేపట్టనున్నట్టు న్యాయ స్థానం తీర్పు వెలువరించింది

## గోడ కూలి ఇద్దరు కూలీల దుర్మరణం

>> నిర్మాణ కార్మికులు అక్కడికక్కడే మరణించారు.శిథిలాల నుంచి ఇద్దరి మృతదేహాలను వెలికి తీశారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ఘటనపై ఆరా తీశారు. ఓనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,బాధితులకు న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.కలెక్టర్ పరిశీలన,అధికారులకు ఆదేశాలుజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించి,సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్‌ను పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సహాయక చర్యల్లో అదనపు ఎస్పీ రత్నం,డీఎస్పీ వెంకటేశ్వర్లు,జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటమిపై కవిత సంచలన ట్వీట్!

**హైదరాబాద్,నవంబర్14:**జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రతిస్పందన పరోక్షంగా దృష్టిని ఆకర్షించింది.బైఎలక్షన్ ఫలితాలు వెల్లడైన వెంటనే ఆమె కర్మ హిట్ బ్యాక్" అంటూ చేసిన ట్వీట్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.ఈ వ్యాఖ్యను ఆమె బీఆర్ఎస్‌పై లక్ష్యంగా పెట్టుకుని చేసినదే అని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.ఇటీవలి రోజులుగా కవితకు బీఆర్ఎస్ నాయకత్వంతో విభేదాలు తీవ్రం కావడంతో పార్టీ ఆమెను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపణలతో బీఆర్ఎస్ ఆమెపై చర్య తీసుకుంది. సస్పెన్షన్ తర్వాత కవిత పూర్తిగా జాగృతి జనం బాట యాత్రపై దృష్టి పెట్టి రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారు.మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావుతో తనకు అభిప్రాయ భేదాలు ఉన్నాయని ఆమె బహిరంగంగానే పేర్కొన్న విషయం తెలిసిందే. పార్టీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత తన కార్యకలాపాలను జాగృతి ప్లాట్‌ఫారమ్ ద్వారా మరింత చురుకుగా కొనసాగిస్తున్నారు.ఆ పార్టీ విజయం దాదాపుగా ఖాయం కావటంతో పార్టీ శ్రేణులు సంబరాలు మెదలు పెట్టాయి.

## ప్రజా తీర్పును గౌరవిస్తాం : కర్ణాటక సీఎం



**కర్ణాటక్,నవంబర్14:**బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నది.అధికార ఎన్డీయే అక్కడఏకంగా 200స్థానాల్లో ఆధిక్యంలోఉన్నది. అంటే మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది.కానీ ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 49 స్థానాల్లో మాత్రమే లీడ్ దక్కించుకుంది.ఈ నేపథ్యంలో బీహార్ ఎన్నికల ఫలితాల సరళిపై కర్ణాటక ముఖ్య మంత్రి సిద్ధరామయ్య స్పందించారు.భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం సీఎం సిద్ధరామయ్య తిరిగి వెళ్తుండగా మీడియా పలుకరించింది.బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సరళిని గుర్తుచేసింది.దాంతో ప్రజా తీర్పును తాముగౌరవిస్తామనిచెప్పారు.అనంతరం నెహ్రూ గురించి ఆయన మాట్లాడారు.దేశం కోసం నెహ్రూ ఎన్నోత్యాగాలు చేశారని అన్నారు. నెహ్రూ పంచవర్ష ప్రణాళికలను రూపొందించి దేశాభివృద్ధి కోసం కృషిచేశారని సిద్ధరామయ్య చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడంలోనూ నెహ్రూ చేసిన కృషిని మరువలేమని అన్నారు.

## నగరవాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న చలి



**హైదరాబాద్,నవంబర్14:** గతవారం రోజులుగా రెండు తెలుగురాష్ట్రాలు చలికి వణికిపోతున్నాయి.ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. నేడు (శుక్రవారం) హైదరాబాద్లో అత్యల్పంగా శేరిలింగంపల్లిలో 8.8 డిగ్రీలు నమోదైంది. దీంతో చలి అమాంతం పెరిగిపోయింది.రాజేంద్రనగర్‌లో 10.7,బిహెచ్ఎల్‌లో 11.1,బొల్లారం,మారేడుపల్లి,గచ్చిబౌలిలో 11.7,కుత్బుల్లాపూర్ లో 12.2,జీడిమెట్లలో 12.7 డిగ్రీత ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.చలి అమాంతం పెరిగిపోయింది.వచ్చే మూడునాలుగు రోజులూ ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు.వృద్ధులు,చిన్నపిల్లలు ఈ సీజన్లో జగ్రత్తగా ఉండాలి.ప్రత్యేకంగా చంటిపిల్లలకు చలిగాలి సోకకుండా జాగ్రతలు తీసుకోవాలి.సాయంత్రం కాగానే కిటికీ తలుపులను మూసివేసుకోవాలి.అవసరం అయితేనే రాత్రివేళలో వృద్ధులు బయటికి రావాలి.ఒకవేళ వచ్చినా స్వెటర్లు, స్కార్ఫులు వంటివి వాడాలి. చలిగాలి పిల్లలకు తగలకుండా వారికి అవసరమైన దుస్తులతో కప్పాలి.వేడి నీటిని తాగడం మంచిది. ఆహార నియమాల్లో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## అమల్లోకి కొత్త నిబంధన..మూడేళ్లు వాడకపోతే యూజర్ డేటా డిలీట్




**న్యూఢిల్లీ,నవంబర్ 14:**భారత ప్రభుత్వం డిజిటల్ వినియోగదారుల డేటా భద్రతను మరింత మమేకం చేసేందుకు కీలక ముందడుగు వేసింది.డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) చట్టం కింద కొత్త నిబంధనలు జారీ అయ్యాయి.ఈ నిబంధనల ప్రకారం సోషల్ మీడియా,ఈకామర్స్ ఆన్‌లైన్ గేమింగ్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు మూడేళ్లపాటు వినియోగం లేకున్న యూజర్ల వ్యక్తిగత డేటాను తప్పనిసరిగా తొలగించాలి.డేటా తొలగించే ముందు సంబంధిత యూజర్‌కు 48 గంటల నోటీసు ఇవ్వడం అవసరం.యూజర్ ఆ గడువులో స్పందించకపోతే వారి డేటా శాశ్వతంగా డిలీట్ చేయబడుతుంది.పెద్ద కంపెనీలకు ఆడిట్ డేటా ఇంపాక్ట్ అసెస్‌మెంట్ 50 లక్షల మందికి పైగా యూజర్లు ఉన్న డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లు ముఖ్యమైన డేటా సంరక్షకులుగా పరిగణింపబడతాయి. వీటికి ఏడాదికి ఒకసారి ఆడిట్ మరియు డేటా ప్రొటెక్షన్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ చేయడం తప్పనిసరి.ఈ విధానం డేటా లీక్ భద్రతా లోపాలు యూజర్ హక్కుల ఉల్లంఘనలకు నివారణగా ఉంటుంది.డేటాను దేశ సరిహద్దులు దాటించి బదిలీ చేయడానికి కూడా ప్రభుత్వం నిర్దిష్ట నియమాలను రూపొందించింది. విదేశీ ప్రభుత్వాలు లేదా అంతర్జాతీయ సంస్థలకు డేటా బదిలీ చేయడానికి ప్రత్యేక అనుమతులు అవసరం.ఈ విధంగా యూజర్ డేటా భద్రత అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది.స్పష్టమైన మార్గనిర్దేశం డేటా సేకరణ,ప్రాసెసింగ్, భద్రత, రిటెన్షన్ మరియు తొలగింపు ప్రక్రియల్లో కంపెనీలు పూర్తి పారదర్శకత కలిగించాలి. వినియోగదారులు ఎటువంటి డేటా సేకరణ జరుగుతోందో,దానిని ఎలా వాడుతుందో తెలుసుకోవడానికి వీలు కల్పించాలి.ఈ కొత్త మార్గదర్శకాలు భారతీయ డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లకు వ్యక్తిగత డేటా నిర్వహణలో స్పష్టతను ఇచ్చాయి.దేశపు మొట్టమొదటి డిజిటల్ గోప్యతా చట్టమైన ఖడిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) యాక్ట్ఖ కింద నూతన నిబంధనలను నోటిఫై చేసింది. ఈ నిబంధనల ప్రకారం.. సోషల్ మీడియా, ఈకామర్స్, ఆన్‌లైన్ గేమింగ్ వంటి సంస్థలు తమ ప్లాట్‌ఫామ్‌లను వరుసగా మూడేళ్లపాటు వినియోగించని యూజర్ల వ్యక్తిగత డేటాను తప్పనిసరిగా తొలగించాల్సి ఉంటుంది.

# నిరక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు



**నెల్లూరు,నవంబర్14:**ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో నిరక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అధికారులను హెచ్చరించారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం నెల్లూరుకు విచ్చేసిన ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు నగరంలోని పౌరసరఫరాల శాఖ స్టాక్ పాయింట్,ఇందిరా గాంధీ నగర్లోని రేషన్ షాపు,దర్గామిట్టలోని ట్రైబల్ వెల్ఫేర్ వసతిగృహాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు.ఎంఎల్ఎస్ స్టాక్ 1/2 చక్కెర ప్యాకెట్లలో గ్రాముల్లో చక్కెర తక్కువగా ఉండడాన్ని గుర్తించారు.హమాలీలతో జీతాల విషయమై మాట్లాడారు.చక్కెర తక్కువగా ఉన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.ప్రభుత్వ హాస్టళ్లలో ఆహార నాణ్యత తనిఖీలు ఇందిరా గాంధీనగర్ లోని రేషన్ షాప్ను తనిఖీ చేసి ఈ పాస్ మిషన్లో సాంకేతిక లోపాలను గుర్తించారు.కార్డుదారులందరికి ప్రభుత్వ నిబంధనల మేరకు బియ్యం,చక్కెర అందించాలని సూచించారు.దర్గామిట్ట లోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ను తనిఖీ చేశారు. గడువు ముగిసిన సాల్ట్ ప్యాకెట్లను గుర్తించి హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు.మరుగుదొడ్లకు తలుపులు లేవని, శుభ్రంగా లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఫుడ్ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. కోడిగుడ్ల బరువు కూడా తక్కువగా ఉందని ఆయన గుర్తించారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాన ఆయన చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు మాట్లాడు ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార విషయం అశ్రద్ధగా ఉన్నా.ఆహార కమిషన్ హెచ్చరికలు సూచనలు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా ఊరుక ప్రసక్తి లేదని హెచ్చరించారు.రుచిగా,శుచిగా పోషక విలువలు ఆహారాన్ని అందించాలని సూచించారు. హాస్టల్స్కు సరఫరా అయే వస్తువులను ముందుగా సరిచూసుకోవాలని, నిర్దిష్ట ప్రమాణాల మేరకు తూకం, వస్తువు గడువు తేదీ పరిశీలించుకోవాలని సూచించారు. రేషన్ షాపుల్లో గుర్తించిన సాంకేతిక సమస్యను పరిష్కరించేందుకు చెర్య తీసుకుంటామని చెప్పారు. పౌర సరఫరాల విషయంలో ప్రజ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులందరూ సమర్థవంత వనివేయాలని సూచించారు.తొలుత అర్అండ్ బి అతిథి గృహం అధికారులతో ఆహార కమిషన్ సభ్యులు సమావేశం నిర్వహించారు.కమిషన్ సభ్యులు వెంట డీఎస్ ఒలీలారాణి,డిఎం అర్జున్ రావు,లీవె మెట్రాలజీ డిప్యూటీ కంట్రోలర్,బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మమ్మ, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ,ఐ సిడిఎస్ పిడి హేనాసు సమన్వయ అధికారి సైమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నువ్వేం మనిషివిరా.. మద్యం మత్తులో అన్నం పాత్రలో కాలు



**మెదక్,నవంబర్14:**మద్యం వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయి.కుటుంబాలకు కుటుంబాలే నాశనమయ్యాయి.మద్యంమత్తులో ఏం చేస్తారో తెలియదు.మద్యం మత్తులోవాహనాలు నడిపి ప్రమాదాలకు గురై ప్రాణాలను కోల్పోయిన వారెందరో ఉన్నారు.మద్యం మత్తులో బిడ్డల్ని చంపారు,కట్టుకున్న ఇల్లాలిని హతమార్చిన ఘటనలు ఉన్నాయి.ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాల దుస్థితిని మనంచూస్తున్నాం.మద్యానికి బానిసై,విపరీతంగాతాగి చనిపోయిన వారు ఉన్నారు.ఇలా ఏవిధంగా చూసినా మద్యం హానికరమని తెలిసినా,ఆ బలహీనత నుంచి బయటపడలేక పోతున్నారు.తాజాగా ఓ ప్రభుత్వ కళాశాలలో మద్యం మత్తులో అన్నంలో కాలు వేసి పడుకున్న వాచ్ మెన్ ఉదంతం వెలుగులోకి వచ్చింది.విధుల నుంచి తొలగించిన కలెక్టర్ మెదక్ జిల్లాసంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్పేట్ గ్రామంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో,మద్యం మత్తులో అన్నం పాత్రలో కాలువేసి వాచ్ మెన్ నిద్రించాడు.ఏమాత్రం సోయిలేకుండా అన్నం వండిన పెద్దపాత్రలో కాలుపెట్టి,హాయిగా నిద్రపోతున్నాడు.ప్రస్తుతం దీనికిసంబంధించిన వీడియో వైరల్ గా మారింది.దీంతో జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,తక్షణం సదరు వాచ్ మెన్ ను విధుల నుంచి తొలగిస్తూ,ఉత్తర్వులను జారీ చేశారు.

## కర్నూలు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు భారీ ప్యాకేజీలతో ఉద్యోగాలు




**కర్నూలు,నవంబర్ 14:**కర్నూలులోని విద్యార్థులు ఈ ఏడాది ప్లేస్‌మెంట్లలో అద్వితీయ విజయాలు సాధించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రీమియం టెక్ సంస్థల నుంచి పలు లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీలతో ఆఫర్లు రావడం ఇన్‌స్టిట్యూట్ ప్రతిష్ఠను మరింత పెంచింది.సాధారణ మరియు మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు తమ కష్టపడి సాధనతో టెక్ ప్రపంచంలో అడుగుపెడుతూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.కోడింగ్ భాషల్లో పట్టు ప్రకాశం జిల్లాకు చెందిన రైతు బిడ్డ మహేశ్ రెడ్డి రూ.65 లక్షల ప్యాకేజీతో సూపర్‌మనీ కంపెనీలో ఉద్యోగం సాధించడం ముఖ్య ఆకర్షణగా నిలిచింది.కోడింగ్ భాషల్లో పట్టు, ప్రాజెక్టుల అనుభవం, ఇంటర్వ్యూలో చూపిన నైపుణ్యంతో అతడు అగ్రశ్రేణి కంపెనీ దృష్టిని ఆకర్షించాడు. ఇదే కంపెనీ నుంచి ఝార్ఖండ్‌కు చెందిన నితీశ్ కుమార్ కూడా రూ.65లక్షల ఆఫర్ పొందాడు.మొదటి ప్రయత్నంలో జేఈఈలో విఫలమైనా,లక్ష్యాన్ని వదలకుండా రెండో ప్రయత్నంలో మంచి ర్యాంకుతో ట్రిపుల్ ఐటీలో చేరి తన ప్రతిభను నిరూపించాడు.రూ.53 లక్షల ప్యాకేజీతో ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన శ్రేయా పాండే మైక్రోసాఫ్ట్‌లో రూ.53 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం మరో ప్రత్యేక విజయంగా నిలిచింది.కోర్సు సమయంలో పొందిన ఇంటర్న్‌షిప్,అదనంగా నేర్చుకున్న టెక్నికల్ స్కిల్స్ ఆమెకు మేలు చేశాయి.ఈ విద్యార్థుల విజయం సిలబస్‌కు మాత్రమే పరిమితం కాకుండా,కోడింగ్,హ్యాకథాన్లు,ప్రాజెక్టులపై దృష్టి పెడితే పెద్ద అవకాశాలు దక్కుతాయని నిరూపిస్తోంది.

## ఎస్ఎల్బిసి టన్నెల్ నిర్మాణ సంస్థ




**హైదరాబాద్,నవంబర్13:** హెలికాప్టర్ తో శ్రీశైలం ఎడమగట్టు సొరంగం భూభౌతిక పరిస్థితి అధ్యయనం చేస్తున్న హెలీబోర్న్ మ్యాగ్నెటిక్ జియో ఫిజికల్ సర్వే దాదాపు తుది అంకం చేరుకొంటున్న సమయంలో మనీల్యాండరింగ్ కేసులో జెపి ఇన్ఫ్రాటెక్ ఎండి మనోజ్ గౌర్ను గురువారం ఎన్ఫోర్సు మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడంతో ఎస్ఎల్బిసి నిర్మాణంపై మరోమారు అనిశ్చితి నెలకొంది.జైప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ సంస్థకు గతంలో మాజీ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్, సిఇఒగా కూడా ఆయన విధులు నిర్వహించారు.జెపి విష్ టౌన్,జెపి గ్రీన్స్ ప్రాజెక్ట్స్ వద్ద ఇండ్లు ఖరీదు చేసిన వారు ఇచ్చిన ఫిర్యాదుతో ఆర్థిక నేర శాఖ దాఖలు చేసిన కేసు ఆధారంగా ఢిల్లీ, యూపీకి చెందిన జెపి గ్రూపుపై ఇడి తనిఖీలు నిర్వహిస్తున్నది.జై ప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్ కంపెనీ చీటింగ్ కు పాల్పడినట్లు పలు ఆరోపణలు ఉన్నాయి.సుమారు 12 వేల కోట్ల మేర మనీల్యాండరింగ్కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.పీఎంఎల్ఏ చట్ట కింద గౌర్ను అరెస్టు చేశారు.ఇండ్లు ఖరీదు చేసిన వారి డబ్బులను దుర్వినియోగం చేసినట్లు తెలుస్తోంది.ఆ నిధులను దారిమళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఎస్ఎల్బిసి సొరంగం నిర్మాణం హెలీబోర్న్ సర్వే ఎస్ఎల్బీసి నిర్మాణం పనులు ఈ సంస్థకు అప్పగించవద్దని నీటిపారుదలశాఖ అధికారులు సూచించినా కూడా మళ్ళీ జెపి సంస్థకు అప్పగించడమే కాకుండా గ్రీన్ చానల్ ద్వారా నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉంది. ఇప్పటికే ఎస్ఎల్బిసి నిర్మాణం పనులు నత్తలకు నడక నేర్పుతోన్నది. దీనికి తగ్గట్లు అనేక ఆటంకాలు అడుగడుగున జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో సొరంగం కుప్పకూలిపోయి అందులో పనిచేసే కార్మికులు గల్లంతైనారు. ఇద్దరి మృతదేహాలు మినహా మిగితా వరకు కార్మికుల ఆచూకి తెలుసుకులేకపోయారు. షీర్ జోన్స్ సమస్యలేకుండా ఎస్ఎల్బిసి సొరంగం గుర్రపుడెక్క ఆకారంలో తవ్వి పాత మార్గంకు ఔట్లెట్వైపు కలుపాలని ప్రభుత్వం హెలికాప్టర్తో సర్వేకూడా వేగవంతంగా చేస్తున్నది. ఇలాంటి సమయంలో జెపి సంస్థ ఎండి మనోజ్గౌర్ అరెస్టు కావడంతో మన ఎస్ఎల్బీసి డిసెంబరు 2026కు పూర్తిచేయాలనే లక్ష్యం నెరవేరుతుందా లేదా అనేది కాలమే జవాబు చెప్పాలి. నేషనల్ జియో ఫిజికల్ ఇన్స్టిట్యూట్ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ప్రత్యేక హెలీకాప్టర్ మన్నెవారిపల్లి ఔట్ లెట్ నుంచి దోమలపెంట ఇన్లెట్ తిరుగుతూ సర్వే పదకొండు రోజులుగా జరుగుతోన్నది. మ్యాగ్నమీటర్, రిసీవర్, ట్రాన్స్ మిట్టర్ లూప్ లుఅమర్చిన ప్రత్యేక హెలీకాప్టర్ను సర్వేకు ఉపయోగిస్తున్నారు.హెలీకాప్టర్ సర్వే విశ్లేషణ హెలికాప్టర్ టేకాఫ్ అయిన ప్రతి సారి గాలిలో దాదాపు 150 మీటర్ల ఎత్తు నుంచి ఐదు నుంచి ఎనిమిది చక్కర్లు కొడుతూ భూమిలోపల దాదాపు 500 నుంచి 800 మీటర్ల లోతు వరకు విద్యుదయస్కాంత తరంగాలను ప్రసరింప చేస్తూ ప్రతి ఇంచు ఇంచు జల్లెడ పడుతోన్నది.ప్రమాదం జరిగిన ప్రాంతం,ఇక ముందు తవ్వాల్సిన సొరంగ అలైన్మెంట్ తోపాటు సొరంగ మార్గం తవ్వకం పూర్తైన ప్రాంతాన్ని శాస్త్రజ్ఞులు పరిశీలించాలని నిర్ణయించడంతో 43 కి.మీ.నిడివిలో సొరంగం అడ్డం సుమారు 3 కి. మీ.పరిధిలో సర్వే చేస్తున్నారు.దీని కోసం సొరంగం ప్రతిపాదితన ప్రాంతంను 14 వరుసలుగా విభజించుకుని,ఒక్కో వరుసలో 100 నుంచి 500 మీటర్ల మధ్య సర్వే చేపడుతున్నారు.దీని ద్వారా భూమిలోపల షీయర్ జోన్స్ వంటి ప్రమాదకరమైన ప్రాంతాలను గుర్తించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఏరియల్ సర్వే ముగిసిన వెంటనే నవం బరు 29లోగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వబోతుండటంతో ఎస్ఎల్బిసి సొరంగం తవ్వకానికి సమాయత్తం అవుతున్న సమయంలో జెపి ఇన్ఫ్రాటెక్ ఎండి అరెస్టుకావడం ఎస్ఎల్బిసి కష్టాలు తీరడం ఇప్పట్లో సాధ్యమోతుందా అనే అనుమానం మొదలైంది.

## కౌంటింగ్ హాల్ నుంచి వెళ్లిపోయిన ..దీపక్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్14:**జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని నమోదు చేస్తోంది.ప్రతి రౌండ్ గడిచేకొద్దీ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆధిక్యాన్ని మరింతగా పెంచుకుంటూ విజయ దిశగా దూసుకెళ్తున్నారు.ఇక బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. ఓట్ల లెక్కింపులో ఏడో రౌండ్ కొనసాగుతున్న సమయంలోనే ఆయన కౌంటింగ్ హాల్‌ను వీడడం అక్కడ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.మొదట నుంచే కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీ తీవ్రంగా కనిపించినప్పటికీ, రౌండ్ తర్వాత రౌండ్‌లో కాంగ్రెస్ ఆధిక్యం స్పష్టమైంది.బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి మూడో స్థానంలోనే నిలిచిపోయారు.ఫలితాల ధోరణి స్పష్టంగా ఉండటంతో, ఆయన మధ్యలోనే లెక్కింపు కేంద్రాన్ని విడిచి వెళ్లిపోయారు.అక్కడి నుంచి బయలుదేరుతుండగా మీడియాతో మాట్లాడిన దీపక్ రెడ్డి,బీజేపీ ఎన్నికల్లో డబ్బులు పంచేది కాదు.కాంగ్రెస్,బీఆర్ఎస్ మాత్రం అధికంగా డబ్బులు,మద్యం పంచి ఓటర్లను ప్రభావితం చేశాయి" అని విమర్శించారు.

## బంగారం ప్రియులకు గుడ్ న్యూస్..10గ్రా రేట్లు డౌన్



**న్యూఢిల్లీ,నవంబర్14:** నేటిమార్కెట్లో బంగారం వెండి ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది.గత కొద్దిరోజులుగా పెరుగుదల ధోరణి కనబడుతున్నప్పటికీ,ఈరోజు మాత్రం ధరలు కొద్దిగా వెనక్కి తగ్గాయి.బంగారం తాజా ధరలు 24 క్యారెట్ల బంగారం(10గ్రాములు):ధర రూ.770 తగ్గి 1,28,620 నుండి 1,27,850కి వచ్చింది.22 క్యారెట్ల బంగారం:ధరలో రూ.700 తగ్గుదల నమోదై,1,17,900 నుండి 1,17,200కి పడిపోయింది.18 క్యారెట్ల బంగారం:సుమారు రూ.580 తగ్గి,96,470 నుండి 95,890కి చేరింది.వెండి ధర వెండి ధరలో కూడా స్వల్ప మార్పుకనిపించింది.కిలో వెండి ధర:1,83,100 ప్రాంతాన్ని,నగరాన్ని బట్టి ఈ రేట్లు కొంచెం మారే అవకాశం ఉంది.సమయాను సారంగా కూడాధరలలోచిన్నమార్పులుచోటుచేసుకోగలవు.



## ఎసిబి పేరుతో సైబర్ నేరగాళ్లు.. 3 లక్షలు పోగొట్టుకున్న సబ్ రిజిస్ట్రార్

**మొగల్తూరు,నవంబర్14:** మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బితీ శ్రీనివాసు ఢిల్లీ ఎసిబిఅధికారులు ముసుగులో మోసపోయారు. రాష్ట్రంలో ఇటీవల ఎసిబి ఏకకాలంలో 12 కార్యాలయాలలో ఇటీవల సోదాలు జరిపి కేసులు నమోదు చేశారు.దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లరెచ్చిపోతున్నారు.ఎసిబి అధికారులమని మీ ఆఫీసు నందు మెరుపు దాడి చేయకుండా ఉండాలంటే,రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఫోన్ పే ద్వారా రూ.2 లక్షలు పంపారు దీంతో ఆందోళనా చెందిన సబ్ రిజిస్టర్ శ్రీనివాస్,ఎసిబి అధికారులు అంటూ చెప్పిన సైబర్ నేరగాళ్ల ఫోన్ నెంబర్కు,ఫోన్ పే ద్వారా రూ.2 లక్షలు పంపారు.అంతటితో ఆగని సైబర్ నేరగాళ్ల మరో లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ ఎసిబి అధికారులను సంప్రదించగా తాము కాదని సమాధానమిచ్చారు.మోసపోయానని తెలుసుకున్న సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ గురువారం మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్ నాగలక్షి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బెంగళూరు రద్దీ తగ్గించేందుకు వ్యూహాత్మక నిర్ణయం



**బెంగళూరు,నవంబర్14:** కర్ణాటక ప్రభుత్వం ప్రకటించిన కొత్త ఐటీ పాలసీ 2025-30 రాష్ట్ర టెక్ వ్యవస్థను విస్తరించే ప్రధాన అడుగుగా భావించబడుతోంది.బెంగళూరులో టెక్ రంగం ఇప్పటికే భారీగా పెరగడంతో నగరరద్దీ,ట్రాఫిక్, మౌలిక వసతులపై ఒత్తిడి పెరిగింది.ఈ సమస్యలను తగ్గించేందుకు ప్రభుత్వం మైసూరు,మంగళూరు,కలబురగి,బెలగావి వంటి టియర్,టియర్ నగరాల్లో ఐటీ పరిశ్రమలను స్థాపించేందుకు ప్రత్యేక రాయితీలను అందిస్తోంది.ఈ కొత్త పాలసీ ప్రకారం బెంగళూరు వెలుపల కార్యకలాపాలు ఏర్పాటు చేసే ఐటీ కంపెనీలకు రెండు కోట్ల వరకు అద్దెలో యాభై శాతం రీయింబర్స్‌మెంట్ లభిస్తుంది. అదనంగా మూడు సంవత్సరాల పాటు ఆస్తి పన్నులో సడలింపు,విద్యుత్ సుంకం ఐదు సంవత్సరాల పాటు మాఫీవంటి ప్రయోజనాలుస్టార్టప్‌లు,చిన్న కంపెనీలకు ఖర్చులను తగ్గించేలాఉంటాయి.నిలకు టెలికాం,ఇంటర్నెట్ ఖర్చులపై ఇరవై ఐదు శాతం రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం ద్వారా చిన్న సంస్థలు కూడా పెద్ద నగరాల వెలుపల కార్యకలాపాలు ప్రారంభిం చేలా ప్రోత్సహించనుంది.నలభై నాలుగు కోట్ల రూపాయల ప్రాంతీయ నగరాల్లో బలమైన ఐటీ క్లస్టర్లు అభివృద్ధి చెందేందుకు ప్రారంభ దశలో యాంకర్ యూనిట్లు అత్యంతకీలకం.అందు కేరీయింబర్స్‌మెంట్ ప్రయోజనాలను మొదటి వంద కంపెనీలకు మాత్రమే పరిమితం చేశారు.అలాగే నియామకాలు,ఇంటర్న్‌షిప్‌లు,ప్రతిభాఅభివృద్ధి, ఆవిష్కరణలకు ప్రత్యేక మద్దతు ఇవ్వబడుతోంది.మొత్తం పాలసీ అమలుకు ప్రభుత్వం సుమారు నలభై నాలుగు కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించనుంది.కేబినెట్ ఆమోదం లభిస్తే కర్ణాటకలో బెంగళూరు వెలుపల కూడా కొత్త టెక్ హబ్‌లు వేగంగా పెరగే అవకాశం ఉంది.

# నడిరోడ్డు పై భార్య గొంతుకోసి హతమార్చిన భర్త



**విజయవాడ,నవంబర్14:** విజయవాడలో పట్టపగలు నడిరోడ్డుపై ఒక భర్త తన భార్యను దారుణంగా హత్య చేసిన ఘటన తీవ్ర కలకలం సృష్టించింది.దుర్గా అగ్రహారానికి చెందిన దీపాల విజయ్(40), నూజివీడుకు చెందిన మట్టకొయ్య సరస్వతి (30) ప్రేమించి 2022లో వివాహం చేసుకున్నారు.ఈ దంపతులకు రెండేళ్ల బాబు కూడా ఉన్నాడు.అయితే ఏడాదిన్నరగా విభేదాల కారణంగా ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు.ఆసుపత్రివద్దే దారుణం దీపాల విజయ్‌భవానీ పురం లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా, సరస్వతి సూర్యారావుపేటలోని ఒక ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వర్తిస్తున్నారు. భార్య నూజివీడులో ఉంటూ రోజూ విధులకు వచ్చి వెళ్తున్నారు.భార్యాభర్తల మధ్యవిభేదాలు,అనుమానాలుఉన్ననేపథ్యంలో, భర్త విజయ్ మధ్యాహ్నం విధుల్లో ఉన్న సరస్వతిపై దాడి చేశాడు.కత్తితో ఆమె గొంతుపై విచక్షణారహితంగా పొడవడంతో,ఆమె తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది.ప్రజలను బెదిరించిన నిందితుడు,అరెస్ట్ ఈ దారుణ ఘటనను అడ్డుకోవడానికి ప్రయత్నించిన స్థానికులను కూడా నిందితుడు విజయ్ బెదిరించాడు.దీంతో అక్కడున్న ప్రజలుభయపడి ఆమెనుకాపాడ లేకపోయారు.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని,నిందితుడు విజయ్‌ను అరెస్ట్ చేశారు. అనుమానంతోనే భార్యను హత్య చేశాడని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.

# దుర్గమ్మ ఆలయంలో నేటి నుంచి మూడ్రోజులు


**విజయవాడ,నవంబర్14:**దుర్గమ్మవారినికార్తీకమాసం చివరిరోజుల్లో భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశముందని,ఈ నేపథ్యంలో నవంబర్ 14 నుండి 16వరకు మూడురోజుల పాటు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2.30 వరకు రు.500 టికెట్ నిలిపివేస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా అందరికి బంగారు వాకిలినుండి మాత్రమేదర్శనం వుంటుందన్నారు. భవానీదీక్షల విరమణలకు వచ్చే భక్తులకు అందించాల్సి నవఏర్పాట్లకోసం ఇఓ, చైర్మన్లు క్షేత్రస్థాయిలో గురు వారం పరిశీలించారు.క్షేత్రస్థాయిలో భక్తుల ఏర్పాట్లపై పరిశీలనలు పలు అబివృద్ధి పనులు,నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇఓ వికె శీనా నాయక్,చైర్మన్ రాధా కృష్ణలకు డిప్యూటి ఇంజనీర్ అశోక్ కుమార్ పనుల పురోగతి వివరించారు.మహామండపంలో అధికారులనుద్దేశించి సమావేశంలో ప్రసంగిస్తూ ఇరు ముడుల పాయింట్లు,టాయిలెట్లు,కేశఖండనశాల,ప్రసాదాల కౌంటర్లు,కొబ్బరికాయలు కొట్టేప్రదేశాలు,ఎగ్జిట్పాయింట్లు,క్యూలైన్ల ఏర్పాట్లపై పలు సూచనలు చేసిన అనంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి సూచనలందించారు.

# మహేష్-రాజమౌళి "గ్లోబ్ ట్రాటర్" ఈవెంట్‌కు ఫ్యాన్స్ క్రేజ్ పీక్!



**టాలీవుడ్,నవంబర్14:**మహేష్ బాబు-రాజమౌళి కాంబినేషన్‌లో అవుతున్న పాన్-వరల్డ్ యాక్షన్ అడ్వెంచర్ సినిమా భారీ బడ్జెట్‌తో ముందుకు సాగుతోంది.ప్రస్తుతం గ్లోబ్ ట్రాటం అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రం,మహేష్ కెరీర్ లోనే అత్యంతభారీ ప్రాజెక్ట్‌గా భావిస్తున్నారు.అభిమానుల్లోనూ,ఇండస్ట్రీలోనూ ఈ సినిమాలోని ప్రతీఅప్‌డేట్‌పై భారీఆసక్తి నెలకొంది.ఈ చిత్రానికి సంబంధించిన ముఖ్య ప్రకటనలను నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న గ్రాండ్ ఈవెంట్‌లో విడుదల చేయబోతున్నారు.ఈ ఈవెంట్ కోసం సోషల్ మీడియాలో ఇప్పటికే భారీ చర్చ సాగుతోంది.పాస్‌లు దొరుకుతాయా లేదా అన్న ఆత్రుతతో అభిమానులు ట్రై చేస్తున్నారు.ఈవెంట్‌కు రానున్న ఫ్యాన్స్ కోసం టీమ్ ప్రత్యేకంగా పాస్‌పోర్ట్ మాదిరిగా ఉండే పాస్‌లను రూపొందించింది.పసుపు షేడుతో ఉండే ఈ పాస్‌లు నిజమైన పాస్‌పోర్ట్‌లాగే కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. పాస్ ముందు భాగంలో అనే టైటిళ్ల ప్రింట్ చేశారు.లోపల మహేష్‌బాబు,ప్రియాంక చోప్రా,పృథ్వీరాజ్ సుకుమారన్,రాజమౌళిఫోటోలు,ఈవెంట్ రూల్స్,గైడ్‌లైన్స్,ఎంట్రీ రూట్ మ్యాప్ వంటి వివరాలు ఇచ్చారు.మహేష్ ప్రీలుక్‌లో చూపిన త్రిశూలం లోగోను ఈ పాస్ డిజైన్‌లో భాగం చేసుకోవడం ఫ్యాన్స్‌ను మరింత ఇంప్రెస్ చేస్తోంది.ఈ క్రియేటివ్ పాస్ డిజైన్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. అభిమానులు ఇది డిజైన్ మాత్రమే కాదు.మార్కెటింగ్ కింగ్ రాజమౌళి ప్లాన్"అంటూ కామెంట్లుపెడుతున్నారు.రాజమౌళి క్లారిఫికేషన్ వీడియో-ఒరిజినల్ పాస్ ఉన్న వారికే ఎంట్రీఇటీవల రాజమౌళి చేసిన వీడియో ప్రకటనలో ఈవెంట్‌కు ఒరిజినల్ పాస్ ఉన్నవారినే అనుమతిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఫేక్ న్యూస్,ఫేక్ పాస్‌లను నమ్మొద్దని అభిమానులకు హెచ్చరిక కూడా ఇచ్చారు.ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నారు.ప్రియాంక చోప్రా మందాకిని..గా కీలకపాత్రలో కనిపించనున్నారు. శ్రుతి హాసన్ పాడిన సంచారి" సాంగ్ ఇప్పటికే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలుస్తూ సినిమాపై హైప్‌ను మరింత పెంచుతోంది. సినిమా టీమ్ రూపొందించిన ఈ యూనిక్ ఈవెంట్ ప్రమోషన్ స్ట్రాటజీ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేసింది.ఫ్యాన్స్ ఇప్పుడు నవంబర్ 15 ఈవెంట్ కోసం మరింత ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

# రిలీజ్ సందిగ్ధం.. సంక్రాంతికి బాలయ్య-చిరు బరిలోకి వచ్చే ఛాన్స్?





**టాలీవుడ్,నవంబర్14:** బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న అఖండ 2 డిసెంబర్ 5న విడుదల కానుందంటూ ముందే ప్రకటించారు.అయితే షూటింగ్,డబ్బింగ్ పూర్తయినప్పటికీ,ప్రమోషన్లు ఇంకా ప్రారంభం కాకపోవడంతో సినిమా వాయిదా పడే ప్రచారం టాలీవుడ్‌లో బలంగా మొదలైంది.భారీ హైప్ ఉన్న సినిమాలో ఇంత సైలెన్స్ ఉండటమే అనుమానాలను పెంచుతోంది.మళ్లీ బాలయ్య-చిరు సంక్రాంతి పోటీ? ఇండస్ట్రీ టాక్ ప్రకారం అఖండ 2 టీమ్ సంక్రాంతి సీజన్‌ను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో ప్రభాస్ ది రాజాసాబ్ పనులు ఆలస్యం కావడంతో ఆసినిమా వాయిదా పడేఅవకాశం ఉందని మాట్లాడుకుంటున్నారు.అలాంటప్పుడు ఖాళీ అయ్యే జనవరి స్లాట్‌ను అఖండ 2 దక్కించుకోవచ్చని సమాచారం.ఇలా జరిగితే బాలయ్య-చిరంజీవి మరోసారి సంక్రాంతి బరిలో పోటీపడే అవకాశం ఉంది.గతంలో వీరసింహారెడ్డి-వాల్తేరు వీరయ్య పోటీ ఎంత హైప్ క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే.బాలయ్య-బోయపాటి కాంబోపై భారీఅంచనాలు సింహా, లెజెండ్,అఖండ సినిమాలతో మాస్ రేంజ్‌ను పెంచిన బాలయ్య-బోయపాటి కాంబినేషన్‌పై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.14 రీల్స్ ప్లస్ నిర్మిస్తున్న ఈ భారీ సీక్వెల్‌లో బాలయ్య అఘోరా లుక్ మరింత శక్తివంతంగా కనిపించబోతుందనే ఫస్ట్ గ్లిమ్స్‌తో అభిమానుల్లో హైప్ పెరిగింది.సీమల్లో రచ్చకు రెడీ?అఖండ 2 వాయిదా పడితే,సంక్రాంతి సీజన్‌లో మళ్లీ టాలీవుడ్‌లో భారీ హంగామా నెలకొననుంది.బాలయ్య-రౌద్ర నృసింహ స్వరూపంచిరంజీవి-మన్ శంకరవరప్రసాద్ గారుతో ఫ్యామిలీ మాస్ ఫ్లేవర్ రెండు భారీ సినిమాలు ఒకే సమయంలో వస్తే బాక్సాఫీస్ కలెక్టర్,ఫ్యాన్స్ సెలబ్రేషన్స్,సోషల్ మీడియా డిబేట్లు దుమ్ములేపడం ఖాయం.ఈ శుక్రవారం అఖండ 2 ఫస్ట్ సింగిల్ విడుదల అవుతోంది.అదే రిలీజ్ డేట్‌పై తుది క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీ టాక్.

# సౌతాఫ్రికా పై భారత్‌ఏ ఘన విజయం



**టాలీవుడ్,నవంబర్13:**రాజ్‌కోట్ వేదికగా దక్షిణాఫ్రికా ఏ జట్టుతో జరిగిన మొదటి అనధికారిక వన్డే మ్యాచ్‌లో భారత ఏ జట్టు నాలుగు వికెట్ల తేడాతో గెలుపొందింది.తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు 285 పరుగులు చేయగా,భారత్ 49.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.రుతురాజ్ గైక్వాడ్ 129 బంతుల్లో 117 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.రాజ్‌కోట్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సౌత్ ఆఫ్రికాఏ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది.అయితే,ఇండియాఏ బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ లతో పాటు హర్షిత్ రాణా మెరుపు దాడికి దిగారు.అర్ష్‌దీప్,ప్రసిద్ధ్ కృష్ణ వేసిన ఆరంభపు స్పెల్స్ కారణంగా సఫారీ జట్టు కేవలం 1 పరుగుకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.ఆ తర్వాత 16 పరుగులకే నాలుగో వికెట్, 53 పరుగులకే సగం (5) వికెట్లు కోల్పోయింది.ఈ విపత్కర పరిస్థితుల్లో డియాన్ ఫారెస్టర్ (77 పరుగులు), డెలానో పోట్‌గెటర్ కలిసి 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. చివర్లో పోట్‌గెటర్ 90 పరుగులు చేయగా,బిజోర్న్ ఫార్టుయిన్ 59 పరుగులు జోడించి స్కోర్‌ను 285 పరుగులకు చేర్చడంలో ముఖ్యపాత్ర వహించారు.తిలక్ వర్మతో కలిసి 89 పరుగుల భాగస్వామ్యం 286 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇండియాఏ జట్టుకు ఓపెనర్లు అభిషేక్ శర్మ (31),రియాన్ పరాగ్ (8) పెద్ద స్కోర్లు చేయకుండానే అవుటయ్యారు.అయితే,ఒక వైపు వికెట్లు పడుతున్నా రుతురాజ్ గైక్వాడ్ క్రీజులో పాతుకుపోయి ఇన్నింగ్స్‌ను నడిపించాడు.గైక్వాడ్ యువ బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మతో కలిసి 89 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు.గైక్వాడ్ అద్భుతంగా ఆడి 117 పరుగులు చేసి అవుటయ్యాడు. అతని సెంచరీ భారత జట్టు విజయాన్ని దాదాపు ఖాయం చేసింది. చివరి ఓవర్లలో మ్యాచ్ ఉత్కంఠగా మారినప్పుడు,ఆంధ్రప్రదేశ్ ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి కీలక పాత్ర పోషించాడు.రెండో అనధికారిక వన్డే మ్యాచ్ నవంబర్ 16 ఒత్తిడిలో నితీశ్ కుమార్ రెడ్డి కేవలం 26 బంతుల్లో 37 పరుగులు చేసి,నిశాంత్ సింధుతో కలిసి 65 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.సింధు చివరి వరకు క్రీజులో నిలిచి 29 పరుగులతో నాటౌట్‌గా నిలవడంతో ఇండియాఏ జట్టు ఆఖరి ఓవర్లో 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది.ఇరు జట్ల మధ్య రెండో అనధికారిక వన్డే మ్యాచ్ నవంబర్ 16న జరగనుంది.

# కాంతార తర్వాత..కొరగజ్జ గా మరో సంస్కృతి కథ




**కన్నడ,నవంబర్ 13:**కన్నడ సినిమా పరిశ్రమలో వరుసగా వస్తున్న సంస్కృతి ఆధారిత చిత్రాల జాబితాలో ఇప్పుడు కొరగజ్జ కూడా చేరుతోంది.తులునాడు ప్రాంతంలో ఆరాధ్యంగా భావించే కొరగజ్జ దైవం ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రానికి సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్నారు.త్రివిక్రమ్ సాపల్య నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్‌లో ఉంది.తులునాడు సంస్కృతి నేపథ్యంతో రూపొందుతున్న శక్తివంతమైన సినిమా సాహిత్య రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన సుధీర్ అత్తవర్ ఈ సినిమాలో కథ,స్క్రీన్‌ప్లే,సంభాషణలు అన్నీ స్వయంగా అందిస్తున్నారు. తులునాడు ప్రాంతపు సంప్రదాయాలు,ఆచారాలు,విశ్వాసాలను కొత్త కోణంలో చూపించే ప్రయత్నం ఈ చిత్రంలో ఉందని చిత్రబృందం చెబుతోంది.కాంతారలో భూతకోళ సంప్రదాయం ఎలా ప్రేక్షకులను ఆకట్టుకుందో,అదే స్థాయిలో కొరగజ్జ కూడా సంస్కృతి మూలాలని ఆధారంగా చేసుకుని వస్తోంది.గోపీ సుందర్ సంగీతం-గ్రాండ్ ఆడియో లాంచ్ ప్రత్యేక ఆకర్షణ ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు గోపీ సుందర్ సంగీతం అందించగా,ఇటీవల మంగళూరులో జరిగిన ఆడియో లాంచ్ వేడుక ఘనంగా జరిగింది. ప్రఖ్యాత గాయకులు శ్రేయా ఘోషల్,సునిధి చౌహాన్,శంకర్ మహదేవన్,అర్మాన్ మాలిక్, జావేద్ అలీ వంటి ప్రముఖులు పాడిన పాటలు సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి.ఈ ఈవెంట్‌లో నటీనటులు కొరగజ్జ సంప్రదాయ దుస్తుల్లో కనిపించడంతో కార్యక్రమం మరింత అందంగా మారింది.ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి-విడుదలకు ఆసక్తిగా ఎదురుచూపులు ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, మోషన్ పోస్టర్లు ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేకెత్తించాయి.ఇండియన్ సినీ పరిశ్రమలో స్థానిక సంస్కృతికి ఆధారమైన కథలు ఎలా ప్రేక్షకుల మనసు గెలుచుకుంటున్నాయో చూస్తున్న పరిస్థితుల్లో,కొరగజ్జ కూడా ప్రత్యేకమైన ముద్ర వేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# ఐపీఎల్ లో మూడు సార్లు ట్రేడ్ చేసుకున్న ఏకైక ఆటగాడిగా శార్దూల్

**ముంబై,నవంబర్14:**టీమిండియా వెటరన్ పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ ఐపీఎల్ చరిత్రలో ప్రత్యేకమైన రికార్డు సృష్టించాడు.ఇప్పటివరకు అనేక స్టార్ క్రికెటర్లు ఫ్రాంచైజీల మధ్య ట్రేడ్ అయినప్పటికీ,మూడు సార్లు ట్రేడ్ అయ్యే అరుదైన ఘనత మాత్రం ఎవరికీ దక్కలేదు.ఈ ట్రేడింగ్ ద్వారా ఐపీఎల్ చరిత్రలో అతను ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించాడు.ఐపీఎల్ 2026 మినీ వేలానికి ముందు శార్దూల్ ఠాకూర్‌ను లక్నో సూపర్ జెయింట్స్ నుంచి ముంబై ఇండియన్స్ ట్రేడ్ చేసుకుంది.శార్దూల్ ఠాకూర్‌తో పాటు షెర్ఫెన్ రూథర్ ఫోర్డ్‌ను కూడా ముంబై ట్రేడ్ చేసుకుంది.అతన్ని గుజరాత్ టైటాన్స్ నుంచి తీసుకుంది.ఐపీఎల్ 2017 సీజన్‌లో శార్దూల్ ఠాకూర్‌ను తొలిసారి రైజింగ్‌పుణే సూపర్‌జెయింట్స్‌ట్రేడ్‌చేసుకుంది. 2023 లో ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి కోల్‌కతా నైట్‌రైడర్స్ ట్రేడింగ్‌చేసుకుంది.తాజాగా ముంబైఇండియన్స్ ట్రేడ్ చేసుకోవడంతో దాంతోమూడు రికార్డ్ సాధించాడు.




# దుల్కర్ సల్మాన్ కాంత మూవీ రివ్యూ

**టాలీవుడ్,నవంబర్14:**కాంత.ఈ సినిమా రివ్యూలోకి వెళ్లే ముందు దుల్కర్ సల్మాన్ ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన ఒక మాటను జ్ఞాపకం చేసుకోవాలి.నేను గొప్ప నటుడ్ని అని అనుకోను.ఎందుకంటే నేను ఎన్ని సినిమాలు చేసినా,ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్ నేను సరిగా నటించలేదు అని అంటూనే ఉంటారు.అందుకే ఆ భయం నాలో ఎప్పుడూ ఉంటుంది.కానీ ఈ సినిమాను చేసినప్పుడు మాత్రం నాలో ఒక్కటే భావన.రేపు థియేటర్‌లో ఈ సినిమా చూసే ఎవరికీ కూడా ఈ పాత్రను ఇంకెవరో చేసుంటే బాగుండేద్ధి అన్న ఆలోచన రాకూడదు.అంతే,అంటూ దుల్కర్ అన్నారు.కథ దుల్కర్ సల్మాన్, సముద్రఖని, రానా దగ్గుబాటి, భాగ్యశ్రీ బోర్సే లీడ్ రోల్స్‌లో నటించిన కాంత సినిమా ఎలా ఉంది? మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్.. ఇలా తెలుగులో హ్యాట్రిక్ హిట్స్ కొట్టిన దుల్కర్‌కి కాంత మరో సక్సెస్ ఇచ్చిందా? ప్రమోషన్స్‌లో ఈ సినిమాతో దుల్కర్‌కి నేషనల్ అవార్డ్ వస్తుందని రానా చాలా నమ్మకంగా చెప్పారు. మరి ఆ నమ్మకం నిజమయ్యేలా దుల్కర్ నటించారా? ఇలా బోలెడు ప్రశ్నలకి ఈ రివ్యూలో సమాధానం చూద్దాం.టీకే మహదేవన్ (దుల్కర్ సల్మాన్) సినీ సూపర్ స్టార్.అయితే ఒక అనాథని సూపర్ స్టార్‌ని చేసిన వ్యక్తి డైరెక్టర్ చంద్రన్ (సముద్రఖని).కానీ మహదేవన్ సూపర్ స్టార్ అయిన తర్వాత చంద్రన్‌కి అతనితో విభేదాలు వస్తాయి.దీంతో తన డైరెక్షన్‌లో మహదేవన్ హీరోగా నటిస్తున్న శాంత సినిమా మధ్యలోనే ఆగిపోతుంది.ధనం ఒవైపు మహదేవన్ ఆడియన్స్ చేత నట చక్రవర్తి అని పిలిపించుకునే రేంజ్‌కి ఎదిగిపోతాడు. మరోవైపు అందరూ అయ్య అని గౌరవంగా పిలుచుకునే చంద్రన్ ఫ్లాపులతో బండి లాగిస్తుంటాడు.అయితే కొన్నేళ్ల తర్వాత ఆగిపోయిన అదే సినిమాని మహదేవన్‌అయ్య కలిసి తిరిగి పట్టాలెక్కిస్తారు.ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి కూడా ఇష్టపడనంతగా వీళ్ల మధ్య జరిగిన గొడవేంటి..?ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పోషించిన కుమారి(భాగ్యశ్రీ) ఎవరు? మహదేవన్‌తో ఆమె ప్రేమలో పడిన తర్వాత ఏం జరిగింది? అసలు ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా?ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన మర్డర్ వెనుక మిస్టరీ ఏంటి? అనేది మిగిలిన కథ.

# తొలి టెస్టు .. ఆధిపత్యం ప్రదర్శించిన భారత్



**కోల్‌కతా,నవంబర్14:** కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా దక్షిణాఫ్రికాతో ప్రారంభమైన తొలి టెస్టులో భారత బౌలర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు.టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న సఫారీ జట్టును టీమిండియా బౌలర్లు ముప్పతిప్పలు పెట్టారు.తొలి రోజు ఆట టీ బ్రేక్ సమయానికి దక్షిణాఫ్రికా 52 ఓవర్లలో వికెట్ల నష్టానికి 154 పరుగులు మాత్రమే చేసి పీకల్లోతు కష్టాల్లో పడింది.కోల్‌కతా టెస్టులో భారత్ బౌలింగ్ దందా కోల్‌కతా ఈడెన్‌గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో ప్రారంభమైన తొలి టెస్టులో భారత్ బౌలర్లు దెబ్బ తీస్తూ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు.టాస్ గెలిచిన సఫారీ జట్టు బ్యాటింగ్ ఎంచుకున్నప్పటికీ టీమిండియా బౌలర్లు 52 ఓవర్లలో 154 పరుగులకే 8వికెట్లు పడగొట్టగా,సఫారీ బాట్స్‌మెన్లను గందరగోళంలో మునిగించారు.జస్‌ప్రీత్ బుమ్రా నాయకత్వం ఓపెనర్లు ఐడెన్‌మార్క్‌రమ్(31),ర్యాన్ రికెల్టన్(23) మొదటి వికెట్‌కు 57పరుగులుచేసినప్పటికీ,జస్‌ప్రీత్ బుమ్రా రెండింటినీ స్వల్ప వ్యవధిలో పెవిలియన్ చేరవేశారు. ఆ తర్వాత కుల్దీప్ యాదవ్ టెంబా బవుమా (3),వియాన్ ముల్డర్ (24) వికెట్లను తీయగా, మహమ్మద్ సిరాజ్ కూడా కైల్ వెర్రెయిన్ (16),మార్కో యన్సెన్ (0)వికెట్లు తీశారు. చివరిగా అక్షర్ పటేల్ ఒక వికెట్ పొందగా,దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్ కుప్పకూలింది. ప్రస్తుతం ట్రిస్టన్ స్టబ్స్(15) మరియు సైమన్ హార్మర్ (0) క్రీజులో ఉన్నారు.భారత బౌలర్ల సమష్టి ప్రదర్శనతో తొలి రోజు నుండే భారత్ పూర్తి ఆధిపత్యాన్ని సాధించింది. స్వదేశంలో సఫారీ జట్టుపై భారత్ ఇప్పటివరకు తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించగా.దక్షిణాఫ్రికా ప్రపంచ ఛాంపియన్ హోదాలో ఎప్పుడూ లేనంత ధీమాతో పోటీకి సిద్ధమైంది. భారత్ జట్టు: జైస్వాల్, కేఎల్ రాహుల్,సుందర్,గిల్,పంత్,జడేజా,ధ్రువ్ జురెల్,అక్షర్ పటేల్,కుల్‌దీప్‌యాదవ్, బుమ్రా, సిరాజ్

# హారర్ అభిమానులు తప్పక చూడాల్సిన మూవీ




**బాలీవుడ్,నవంబర్14:**హారర్ సినిమాలకు ఎప్పటికీ ప్రత్యేక అభిమాన వర్గం ఉంటుంది.భయపెట్టే దెయ్యాల కథలు,సస్పెన్స్‌తో నిండిన సీక్వెన్సులు,మర్డర్ మిస్టరీలు.ఇవన్నీ ఓటీటి ప్రేక్షకులను బాగా ఆకర్షిస్తున్నాయి.భయం ఉన్నా కూడా కొందరు ప్రేక్షకులు కళ్లు మూసుకుంటూనే హారర్ సినిమాలను ఆస్వాదించడం ప్రత్యేకమైంది.హారర్,థ్రిల్.రెండూ కలిపిన స్ట్రాంగ్ ప్యాకేజ్ స్త్రీ హారర్‌తో పాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిసి వచ్చినప్పుడు ఆ సినిమా మరింత ఎంగేజ్ చేస్తుంది.అలాంటి సీట్ ఎడ్జ్ అనుభూతి ఇచ్చిన చిత్రాల్లో బాలీవుడ్ ఫిల్మ్ ఒకటి.శ్రద్ధా కపూర్,రాజ్‌కుమార్ రావు ప్రధాన పాత్రల్లో వచ్చిన ఈ సినిమాను అమర్ కౌశిక్ హాస్యం-హారర్ మిక్స్‌తో అద్భుతంగా తెరకెక్కించారు.కాస్త చిన్న సినిమాగా వచ్చినా దేశవ్యాప్తంగా భారీ విజయాన్ని సాధించింది.నవ్వులతో పాటు గుండెల్లో పులకరింపునిచ్చే హారర్ సీన్స్ ప్రేక్షకులను బాగా కనెక్ట్ అయ్యేలా చేశాయి.భారీ కలెక్షన్లు.ఇప్పటికీ ట్రెండింగ్! స్త్రీ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 182 కోట్ల వసూళ్లు సాధించింది.తర్వాత వచ్చిన స్త్రీ 2 కూడా అంచనాలకు మించిన విజయం నమోదు చేసి 800 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసింది.మరో ఆసక్తికర విషయం ఏంటంటే ఏడు సంవత్సరాలు గడిచినా స్త్రీ ఈరోజూ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో ఉండటం.ఇప్పటికీ కొత్తగా చూసే ప్రేక్షకులు విపరీతంగా ఉన్నారు.హాస్యం,హారర్,థ్రిల్ అన్నీ కలిపి సరదాగా ముందుకు సాగే స్త్రీ ఇప్పుడు యూట్యూబ్‌లో ఉచితంగా అందుబాటులో ఉండటంతో మళ్లీ పాపులర్ అవుతోంది.